# డ్రైన్లు, యూజీడీ లైన్ల డీసిల్టింగ్ పనుల వేగవంతం




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర అధికారులను ఆదేశించారు.నగరంలోని 5,38,42 డివిజన్లలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, డ్రైన్ల డీసిల్టింగ్ పనులు, భూగర్భ మురుగునీటి యూజీడీ లైన్ల శుభ్రపరిచే కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా ఉన్న డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించే పనులను, అలాగే గల్పర్ మిషన్ల సహాయంతో యూజీడీ లైన్లలో పేరుకుపోయిన మట్టి, చెత్త, వ్యర్థాలను తొలగించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎక్కడా నీటి నిల్వలు ఏర్పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటరీ సూపర్‌వైజర్ జి.శ్రీనివాస్,శానిటరీ ఇన్‌స్పెక్టర్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు ఆయా శాఖలు ఖచ్చితమైన సమాచారాన్ని సంబంధిత ఫార్మెట్‌లో అందించాలన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో శానిటేషన్, త్రాగునీరు సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడానికి జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలం మొదలైనందున ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏవైనా అత్యవసర పరిస్థితులు వస్తే డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్స్ అందుబాటులో ఉంటాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో 3 లక్షల 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఇంకా ఏమైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జడ్పి సిఇఒ శిరీష, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిపిఒ కిషన్ నాయక్, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు ఉన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టికి బర్త్‌డే విషెస్

ప్రజాపక్షం/నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## 63 ఫిర్యాదులు స్వీకరణ



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : గ్రీవెన్స్ డేలో ప్రజలకు న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు.మొత్తం దాదాపు 63 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు,సైబర్ నేరాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను అందజేశారు.సంబంధిత అధికారులకు తక్షణ విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పి ఆదేశించారు.బాధితుల సమస్యలను సానుభూతితో వినడం ద్వారా వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎస్పి అక్షాంశ్ యాదవ్‌ను కలిసిన వట్టే జానయ్య



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : జూలై 5న నిర్వహించనున్న రాష్ట్ర్యాధికార సమరభేరి మహాసభను విజయవంతం చేయదానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు విస్తృత స్థాయిలో సన్నాహాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి ఎస్పి అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్‌ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి మహాసభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లం కొండ నీరజ గౌడ్, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ అనిల్, జిల్లా అధ్యక్షులు కొమురశెట్టి నరసింహులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న దంపతులు అరెస్ట్

### పాలు విక్రయించి నకిలీ నోటు ఇచ్చి దొరికిపోయిన నిందితుడు




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేసి,రద్దీగా ఉండే షాపులు, సంతలు, వృద్ధులు నిర్వహించే దుకాణాలను లక్ష్యంగా చేసుకుని చలామణి చేస్తున్న దంపతులను చండూర్ పోలీసులు అరెస్టు చేశారని నల్లగొండ డిఎస్పి కె. శివరాం రెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న చండూర్ మండలం తాస్కానిగూడెం గ్రామానికి చెందిన ఆవుల కిరణ్ చండూర్ టౌన్‌లోని మాధురి మిల్క్ సెంటర్ వద్ద పాలు విక్రయిస్తున్నాడని తెలిపారు.సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో నిందితుడు రాజీవ్ అలియాస్ రాజు అక్కడికి వచ్చి పాల ప్యాకెట్ కొనుగోలు చేసి రూ.500 నోటు ఇచ్చాడన్నారు.ఆ నోటు నకిలీదని గుర్తించిన ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని వివరించారు. చండూర్ సీఐ టి. రాము ఆధ్వర్యంలో, ఎస్ఐ జె. శివకుమార్,సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి నల్లగొండలోని మిర్యాలగూడ రోడ్డు,ఏచూరి గార్డెన్ దగ్గర నిందితులను పట్టుకున్నారని తెలిపారు.నిందితులు బెజవాడ రాజీవ్ అలియాస్ రాజు,అతని భార్య పావని కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి నకిలీ నోట్లు తయారు చేయడం నేర్చుకున్నారని విచారణలో తేలిందని. ప్రింటర్, పేపర్లను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి నకిలీ నోట్లు తయారు చేస్తూ చలామణి చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. నిందితుడిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మహబూబాబాద్ టౌన్, తొర్రూర్, కరీంనగర్ వన్ టౌన్,గోదావరిఖని వన్ టౌన్, జనగాం, అద్దంకి,సుబేదారి పోలీస్ స్టేషన్లలో మొత్తం 7 నకిలీ నోట్ల చలామణి కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన చండూర్ సీఐ టి.రాము,ఎస్ఐ జె.శివకుమార్, ఏఎస్ఐ శ్రీరాములు,పీసీలు ఆనంద్ రెడ్డి,శివరాం కృష్ణ,నరేందర్,ఉపేందర్‌లను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# బడి గంట మోగింది.. సెంటిమెంట్ ఆపింది

### ఉపాధ్యాయులు హాజరు.. విద్యార్థులు కరువు

### వెలవెలబోయిన తరగతి గదులు..ఖాళీగా తిరిగిన బస్సులు

### బడులపై అమావాస్య ప్రభావం





ప్రజాపక్షం/నకిరేకల్ : 2026/27 విద్యాసంవత్సరం ప్రారంభమైన తొలి రోజే అమావాస్య సెంటిమెంట్ పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపింది. విద్యార్థుల సందడితో కళకళలాడాల్సిన బడులు వెలవెలబోయాయి. బడి గంట మోగినా విద్యార్థుల తొలి అడుగులు నామమాత్రంగానే నమోదయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు విధులకు హాజరైనా,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు ఆశించిన స్థాయిలో కనిపించలేదు. నకిరేకల్ మండలంలోని 33 ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత,ఎయిడెడ్ పాఠశాలల్లో కలిపి కేవలం 200 నుంచి 250 మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు సమాచారం. మండలంలోని 18 ప్రైవేటు పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. విధులకు హాజరైన ఉపాధ్యాయుల సంఖ్య దాదాపు విద్యార్థుల సంఖ్యతో సమానంగా ఉండటం గమనార్హం. ఇతర మండలాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించినట్లు సమాచారం.ప్రార్థన సమయానికి విద్యార్థులు లేకపోవడంతో పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదులు, ఆట స్థలాలు నిర్మానుష్యంగా మారాయి. గ్రామాలకు వెళ్లిన ప్రైవేటు పాఠశాల బస్సులు పలుచోట్ల ఖాళీగానే తిరిగివచ్చాయి. అమావాస్య ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసిన కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు జూన్ 12 నుంచే తరగతులు ప్రారంభించగా,మరికొన్ని సోమవారం,మంగళవారం సెలవులు ప్రకటించాయి. సోమవారం నెలకొన్న ఈ పరిస్థితి మంగళవారం కూడా కొనసాగే అవకాశాలపై చర్చ జరుగుతోంది. అయితే బుధవారం నుంచి పాఠశాలల్లో సాధారణ హాజరు నమోదై, విద్యాసంస్థలు మళ్లీ కళకళలాడే అవకాశం ఉందని విద్యావర్గాలు భావిస్తున్నాయి.



## అమ్మమాట అంగన్‌వాడీ బాట

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని సిరిపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం3 ఆద్వర్యంలో సోమవారం అమ్మ మాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అక్షరాలు, అంకెలు, ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాధమిక విద్యను బోధిస్తామని, పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, అంగన్‌వాడీ టీచర్ వి.శ్రీలక్ష్మి, ఆయా పద్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిధిలోని బొడలదిన్నె ప్రైమరి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రామ సర్పంచ్ వంగాల సుజాత జ్ఞానేశ్వర్‌రెడ్డి చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపోందించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ దశ నుంచే మంచి విద్య, సంస్కారం అందితే పిల్లల భవిష్యత్ బంగారమవుతుందని పేర్కొన్నారు. పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రి అందించేందుకు గ్రామ పంచాయతీ తరుపున సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోన పద్మ, ప్రైమరీ స్కూల్ టీచర్ శోభరాణి, అంగన్‌వాడీ టీచర్ సంధ్య, సిబ్బంది బుచ్చమ్మ, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమవాస్య అన్నదాన వితరణ

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి సేవ కమిటి ఆధ్వర్యంలో సోమవారం అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో దాదాపు 600 మందికి అన్నదాన చేసినట్లు తెలిపారు. కమిటి తరుపున దాతలందరికి ప్రత్యేక ధాన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, ఊట్కూరి నటరాజు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఉప్పుల పుల్లయ్య, జూలరి అశోక్, భువనగిరి, అంజయ్య, గుండా సత్యనారాయణ, నీలా రామ్మూర్తి, చందా కిషన్, పాల్వాయి గోపాలకృష్ణ, తడకమళ్ల పరమేశం, రాచకొండ విజయ్, మిట్టపల్లి దయాకర్, తాళ్లురి శ్రీనివాస్, వీరమల్లు, శ్రీనివాస, గరిణే వాసు, కొక్కెళ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## మొహర్రం (పీర్లపండుగ) ఉత్సవాలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హిందు, ముస్లీం సౌభ్రాతృత్వానికి ప్రతీకగా, అన్ని వర్గాల ప్రజలు కలిసి భక్తి శ్రద్ధలతో నిర్వహించే పవిత్రమైన మొహర్రం (పీర్ల పండుగ) ఉత్సవాలు హుజూర్‌నగర్ లో ఈనెల 16వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయి. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రత్యేక ప్రార్థనలు, పీర్ల దర్శనం, సామరస్య సందేశాలను చాటిచేప్పే కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు హుజూర్‌నగర్ ముజావర్ షేక్ సైదా పలువురు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను మర్యాద పూర్వకంగా కలిసి ఆహానపత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ కవిత, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్



సతీష్, పలువురు కౌన్సిలర్లను కలిసి ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. పండుగ విశిష్టత, చారిత్రక ప్రాముఖ్యత, నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. హిందు ముస్లీం ఐక్యతను, పరస్పర గౌరవాన్ని సామాజిక సామరస్యాన్ని ప్రతిభింబించే మొహర్రం ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీరంగాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మొక్క రాము తన గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ అధికారులకు బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధి పటంలో ఇంకా కనిపించని గ్రామంగా శ్రీరంగాపురం గ్రామం మిగిలిపోయిందని తెలుపుతూ మా గ్రామంలో ఒకే జాతి, ఒకే కుటుంబం భావనతో ప్రజలు ఐక్యంగా జీవిస్తున్నామని అన్నారు. శాంతి, సామరస్యం మా గ్రామ ప్రత్యేకత కాని మా గ్రామం దురదృష్టం ఏమిటంటే, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు అయినా ఇప్పటికే ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం సుమారు 16 సంవత్సరాల కిత్రం గ్రామ పెద్దలు యువత, మద్యంపై ఉక్కు పాదం మోపి సంకల్పించి మద్యం అమ్మకాలపై నిషేదం విధించారు. నేడు మా గ్రామంలో మద్యం దొరకదు. ఇది మా గ్రామ సామాజిక చైతన్యానికి నిదర్శనం. అయితే విద్య, ఉపాధి విషయంలో మా గ్రామానికి చెందిన పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పదో తరగతి వరకు బాగా చదివిన విద్యార్థులు ఇంటర్,డిగ్రీ చదవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అధికారులు స్పందించి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా ఉంటాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్‌లో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ అలవరచుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత భావం కలిగి ఉండాలన్నారు. పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు సహాయం చేయాలని కోరారు. అనంతరం మొదటి బహుమతి ఎన్. మేఘన రూ.1లక్ష, రెండవ బహుమతి వి. శృతి రూ.50వేలు, మూడవ బహుమతి దీక్షిత రూ.25వేల నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ, సజీవ్, ఎన్. రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బడులలో కొనసాగుతున్న విద్యా వ్యాపారం..

### అడ్మిషన్ల పేరుతో వేల రూపాయల వసూళ్లు..

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడి ప్రారంభమైన మొదటి రోజే ప్రైవేటు పాఠశాలలు ఫీజుల దోపిడీకి తెరలేపడం దారుణమని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలను ఎండగడుతూ బీసీ విద్యార్థి సంఘం, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం, మాల మహానాడు నేతలు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం, దామరచర్లలోని ఢిల్లీ గ్లోబల్ స్కూల్ లాంటి సంస్థలు అడ్మిషన్ల పేరుతోనే 3000 నుండి 5000 రూపాయలు వసూలు చేస్తూ పగటి దొంగతనానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు.పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, బెల్టులు తమ వద్దే కొనాలని ఒత్తిడి చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల అండదండలు ఉండటం వల్లే



యాజమాన్యాలు ఇంత విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నాయని కలెక్టర్‌కు వివరించారు. బాధ్యులపై విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి తక్షణమే స్కూళ్లలో తనిఖీలు నిర్వహించేలా చూడాలన్న విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలకు ఆదేశిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంఘాల నాయకులు కట్టెల శివకుమార్, తాళ్లపల్లి సురేష్, బైరం క్రాంతి కుమార్, బైరం లక్ష్మీ నారాయణ, చిలకల శ్రీనివాస్ యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో సోమవారం పాఠశాల పునః ప్రారంభోత్సవం రోజున ఊరిలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకి ఆహ్వానిస్తూ బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జిల్లా మధురవేణి సురేష్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అలా చదివిన విద్యార్థుల తల్లిదండ్రులకే సంక్షేమ పథకాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న పై అధికారుల సూచనలను ఈ సందర్భంగా తల్లిదండ్రులకు గుర్తు చేశారు. అనంతరం కక్కిరేణి గ్రామానికి మధిర గ్రామమైన రంగమ్మ గూడెంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను మీ విద్యార్థులను పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ జి, ఉపాధ్యాయులు రాజన్ బాబు, భద్రయ్య, గణేష్ గోపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, శేఖర్ రెడ్డి, కృష్ణ, స్వర్ణలత, జ్యోతి, గ్రామ వార్డు సభ్యులు చిల్ల చంద్రశేఖర్, కోళ్ల సుమలత వెంకన్న, బోడ మనీషా నరసింహ పాల్గొన్నారు.

## 95 శాతం ధాన్యం కొనుగోలు

**ప్రజాపక్షం/రామన్నపేట:** రామన్నపేట మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలల్లో దాదాపు 95 శాతం పూర్తి అయినట్లు స్థానిక ఎమ్మెల్యే వీరేశం కృషి పట్టుదల వలన నిరంతరం రైతుల కోసం ఆలోచిస్తూ ఆరుకాలం పండించిన రైతుకు నష్టంకలగకూడదని ఈ కొనుగోలు విషయంలో ఎలాంటి రాజకీయ తారతమ్యాలు చూపవద్దని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నకిరేకల్ నియోజకవర్గంలో అత్యధిక కొనుగోలు చేయించిన ఘనత వేముల వీరేశం కు దక్కుతుందన్నారు. మండలంలో 31 సెంటర్లలో 11 సెంటర్లు పూర్తి అయినాయని, మిగిలిన సెంటర్లలో ఐదు శాతం మాత్రమే వడ్లు ఉన్నాయి. రెండు రోజుల్లో పూర్తి చేస్తామని, ప్రతిపక్షనాయకులు రాజకీయ పబ్బం కోసం అధికార పార్టీపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని రామన్నపేట సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపినారు.

## డొనేషన్ల పేరిట యాభై వేల రూపాయల వసూళ్లా?

### ప్రైవేటు పాఠశాలల అక్రమాలపై ఎంఈవోకు బిసి యువజన సంఘం వినతిపత్రం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యా హక్కు చట్టాన్ని బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా అడ్మిషన్ ఫీజులు, డొనేషన్లు గుంజుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో స్థానిక విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆరోపించారు. పట్టణంలో సాగుతున్న విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ సోమవారం ఎంఈఓకు ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి, పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు స్కూళ్లు దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు. ఐదు వేల రూపాయల ప్రవేశ రుసుముతో పాటు ఐదు పదుల వేల రూపాయల విరాళాలు వసూలు చేయడం దారుణమన్నారు.పాఠశాల సామాగ్రిని కూడా అధిక ధరలకు నిర్బంధంగా పాఠశాలల్లోనే విక్రయిస్తూ తల్లిదండ్రులను దిక్కుతోచని స్థితిలోకి నెట్టేస్తున్నారని పేర్కొన్నారు. నిబంధనలను తుంగలో తొక్కిన విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ప్రజాప్రతినిధుల మౌనం ప్రైవేట్ యాజమాన్యాలకు వరంగా మారిందని, ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధం రాజు, నాయకులు పట్టేటి రమేష్, మునగాల శైలేందర్, లక్ష్మణ్, రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## లైసెన్స్ ఉన్న షాపులో విత్తనాలు కొనాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని పలు విత్తన డీలర్స్ దుకాణాలను తనిఖీ చేసిన సీడ్ టాస్క్ ఫోర్స్ అధికారి సూరజ్ కుమార్ డీలర్ల వద్ద గల పత్తి మరియు వరి విత్తనాల సంబందించిన స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్‌ను , నిల్వ స్టాకును తనిఖీ చేసారు. రైతులకి నాణ్యమైన విత్తనాలు అందించాలని డీలర్స్‌కి అదేశించారు. రైతులు లైసెన్సు కలిగి ఉన్న డీలర్స్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలనీ కొనుగోలు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని దానిని పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి పాండురంగాచారి మరియు పోలీస్ కానిస్టేబుల్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రామన్నపేట** : మండల కేంద్రంలో బత్తుల కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో బత్తుల కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా నర్సిరెడ్డి, పూస బాలకిషన్, రాయిని రమేష్, ఎండి అక్రమ్, సాల్వేరు అశోక్, రామన్నపేట ఉప సర్పంచ్ మోటె రమేష్, వార్డు మెంబర్ అమ్జద్, కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, ఏటెల్లి ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సన్మాన కార్యక్రమం

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల ఉప సర్పంచ్ లా ఫోరం అధ్యక్షుడు మోటే రమేష్‌కు సన్మానం రామన్నపేట పట్టణ కేంద్రం రహదారి బంగ్లాలో పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మహా మృత్యుంజయ హోమం

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఈ రోజు తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిదాన అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మహా మృత్యుంజయ హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమస్త ప్రజల అపమృత్యుభయ దోశాలు తొలగి, అరోగ్యంగా జీవించాలని హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, సాతులూరి మణికుమార్, శ్రీరంగాపురం మాజీ సర్పంచ్ వీరబాబు, అర్చకులు దివాకర్‌శర్మ పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంపై దృష్టి

**ప్రజాపక్షం/నడిగూడెం:** నర్సరీలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నడిగూడెం సర్పంచ్ దున్నశ్రీనివాస్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని నర్సరీని ఎంపిడో ఆంజనేయులుతో కలిసి నర్సరీని పరిశీలించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వన సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. నర్సరీ నిర్వహణపై సంతృప్తిని వ్యక్త పరిచి నర్సరి సేవకురాలు శ్రీలక్ష్మి ని అభినందించారు. పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించేందుకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను భారీగా మెరుగుపరుస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభమైన నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ప్రవేశోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తరగతి గదుల్లోకి ప్రవేశిస్తున్న చిన్నారులకు గులాబీ పువ్వులు ఇచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత లేకుండా చూడటంతో పాటు పరిశుభ్రమైన ఆవరణ, తాగునీరు, నాణ్యమైన భోజనం అందేలా విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ ఆపాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు విద్యార్థులు తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థికభారం, ప్రభుత్వ నిబంధనల అమలులో ఉన్న లోపాలపై డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. సోమవారం డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మీసాల వీరాబాబు మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాలకు డిమాండ్ లేఖలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మీసాల వీరబాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఫీజులు వసూలు చేయాలని, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపకూడదని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద, బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఫిటినెస్ కలిగిన బస్సులు, ఆటస్థలం, లైబ్రరీ, ఫైర్ సేఫ్టి వంటి సదుపాయల తప్పని సరిగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కులను కాపాడటం తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడం, ప్రభుత్వ నిబంధల అమలు కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. నందిగామ లోహిత్, రామల అనిల్, గొబ్బి అబ్రహం, నక్కిబోయిన శంకర్ పాల్గొన్నారు.

## గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేస్తే రైతులు అధిక లాభాలు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ మరియాదాస్ అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో సోమవారం వేర్ హౌజ్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరి యాక్ట్, నెగోషియబుల్ వేర్ హౌస్ పై రైతులు, వ్యాపారులు, పప్పు మిల్లు యాజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెగోషియబుల్ వేర్ హౌజ్ రిసిప్ట అంటే ఏమిటి దాని ద్వారా రైతులు ఎలా లబ్ధి పొందవచ్చని అనే విషయాలను తెలిపారు. పొలంలో ఎలుకల యాజమాన్యంపై క్లుప్తంగా వివరించారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చని, లేకుంటే 10 నుండి 30 శాతం ధాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలని, నిల్వ సమయంలో ఉపయోగించే హర్మటిక్ బ్యాగుల ఉ పయోగాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఆదర్స్, డి.నరేష్, సిహెచ్ నరేష్, పి.అక్షిత్‌సాయి, ఎన్ సుగంధి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ స్కూల్‌లు చిన్నారుల భవిష్యత్‌కు పునాదాలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మహిళ శిక్షు సంక్షేమ శాఖ కమిషనర్ అదేశాల మేరకు నేటి నుంచి 19 తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మేళ్లచెరువులోని గ్రామ పంచాయతీ ఆవరణలో అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమంను సర్పంచ్ బచ్చు పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్స్ అందరూ కలిసి ర్యాలీగా కదిలి అంగన్‌వాడీ ముద్దు, ప్రైవేట్ వద్దు అంగన్‌వాడీ బడి ఆట పాటల సిరి అనే నినాదాలు చేస్తూ గ్రామంలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో షరీఫ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.





## నాగరాజుకు సన్మానం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : తెలంగాణ పంచాయితీ సెక్రటరీస్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పెన్‌పహాడ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి గోగుల నాగరాజుకు సోమవారం గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి సిబ్బందితో కలిసి ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ బాధ్యతలతో పాటు కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. ఆయన నాయకత్వంలో ఫెడరేషన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కారోబార్ కె. శ్రవణ్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లి జాతర

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : యాదవుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లి జాతర మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, టిఆర్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు తదితరులు శ్రీలింగమంతుల స్వామి చౌడమ్మ తల్లిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ దామోదర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు లింగయ్య, బిక్షం, వీరబోయిన లింగయ్య, వీరబోయిన రవి, నాయకులు అబ్దుల్ రహీం, కొండపల్లి దిలీప్ రెడ్డి, వల్దాసు లక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు.


## మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని అనాజీపురం తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2026/27 విద్యాసంవత్సరానికి గాను వివిధ తరగతులు, ఇంటర్ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోడి లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 6వ తరగతిలో 30 సీట్లు, 7వ తరగతిలో 25 సీట్లు, 8వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎంపిసి గ్రూపులో 10 సీట్లు, సిఈసిలో 15 సీట్లు, ఏసిఈ గ్రూపులో 25 సీట్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థుల తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్, అవసరమైన ఇతర పత్రాలతో ఈనెల 16, 17 తేదీలలో నేరుగా పాఠశాలకు హాజరై అడ్మిషన్లు పొందాలని కోరారు. ఇతర వివరాలకు 9989636205 సంప్రదించాలని తెలిపారు.

## వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ:** సమాజంలో రోజు రోజుకు వయోవృద్ధులపై జరుగుతున్న దాడులు, వారి పట్ల చూపిస్తున్న నిరాదరణ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అఖిల భారత సీనియర్ సిటిజన్స్ సమాఖ్య కార్యవర్గ సభ్యులు రావెళ్ల సీతరామయ్య పేర్కొన్నారు. ప్రపంచ వయోవృద్ధుల నిరాదరణ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డం నర్సయ్య ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణను కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతరామయ్య మాట్లాడుతూ వృద్ధ్యాప్యంలో క ంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నబిడ్డలే తల్లిదండ్రులను నడిరోడ్డుపై వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేంపల్లి వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు, విద్యాసాగర్‌రావు, బండారు రంగారావు, జానయ్య, పొట్ట జగన్‌మోహన్‌రావు, ఓరుగంటి సత్యనారాయణ, వీరబాబు, రంగారావు, బసవయ్య పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఉద్యోగుల కార్డులు తొలగించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అర్హులైన పేదలకు అందాల్సిన రేషన్ కార్డులను అక్రమంగా పొందిన ప్రభుత్వ ఉద్యోగుల కార్డులను వెంటనే తొలగించాలని బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర నాయకులు జనిగ సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులను రేషన్‌కార్డులు ఉండే అవకాశం లేకపోయినా, కొందరు అక్రమంగా వాటిని పొంది ప్రజా పంపిణీ వ్యవస్థలోని బియ్యం, ఇతర రాయితీలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల నిజమైన పేదలకు అందాల్సిన లబ్ధి అందని ద్రాక్షాల మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వ ఉద్యోగుల రేషన్‌కార్డులను రద్దు చేయాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/కోదాడ:** చిన్నారుల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేనికు సుమ వెంకటరత్నంబాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని 9వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. చిన్నారులకు కిశోర బాలికలకు పౌష్టికారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ చీమ నరేష్, సిపిడిఓ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్స్ వెంకటరమణ, అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు, పుస్తకాలు బలవంతపు అమ్మకాలను నిషేదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌కు హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని , తల్లిదండ్రులు పుస్తకాలు, యూనిఫాంలు కొనాలని బలవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంటనే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిఈవో అశోక్‌ను అదేసించినట్లు తెలిపారు.



## కల్నల్ సంతోష్‌బాబు త్యాగం మరువలేనిది



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** దేశం కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన కల్నల్ సంతోష్ బాబు త్యాగం మరువలేనిదని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం కల్నల్ సంతోష్ బాబు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన సంతోష్ బాబు సేవలు, త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశ సార్వభౌమత్వం కోసం పోరాడి అమరుడైన కల్నల్ వీరత్వం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన త్యాగాన్ని దేశ ప్రజలు ఎప్పటికి మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, కల్నల్ సంతోష్‌బాబు తల్లిదండ్రులు బిక్కుమళ్ల ఉపేందర్ మంజులతోపాటు ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ కళ్ళు తెరిపించేలా దేశవ్యాప్త పోరాటాలకు సిద్ధం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సెగ తగిలేలా దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకమై యుద్ధ ప్రాతిపదికన ఆందోళనలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్యలు పిలుపునిచ్చారు. అడుగు పిండి, నిత్యావసర వస్తువుల ధరల పెంపును నిరసిస్తూ సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి భారతదేశంలోని ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రం వద్ద పెద్ద ఎత్తున నిరసనలు ప్రదర్శించాలని కోరారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు అంతా కలిసికట్టుగా పోరాడితేనే కేంద్రం దిగివస్తుందన్నారు. పెంచిన ఎరువుల ధరలను, డీజిల్, పెట్రోల్, గ్యాస్ రేట్లను తక్షణమే ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పంట పెట్టుబడులు భారీగా పెరిగిపోతుంటే కేంద్రం మాత్రం ఒక కింటా ధాన్యానికి కేవలం 74 రూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపుకుందని విమర్శించారు. మార్కెట్లో 14:35:14 బస్తాపై 450 రూపాయలు, 20:20:0:13 బస్తాపై 350 రూపాయలు, 16:20:0:13 బస్తాపై ఏకంగా 600 రూపాయలు పెంచడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘాల నాయకులు గువ్వల మట్టయ్య, బంటు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో 33/11 హై టెన్షన్ వైర్లు తొలగించాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మానాయికుంట గ్రామంలో ఉన్న హైటెక్షన్ కరెంటు లైన్ తొలగించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఆర్డీవో కృష్ణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానాయికుంట గ్రామం మధ్యలో నుండి వెళ్తున్న 33/11 హై టెన్షన్ వైర్లు తొలగించాలని మా నాయికుంట గ్రామ యువకులు ఉప్పుల శాంతికుమార్ చిప్పలపల్లి వంశీ కుమార్ ప్రజావాణిలో ఆర్డీవో కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలిగౌరారం నుండి మోత్కూర్ వైపు కు మానాయికుంట మధ్యలో నుండి హై టెన్షన్ వైర్లు గత కొన్ని సంవత్సరాల కింద తీసుకు వెళ్లారు. ఈ మధ్యకాలంలో గురజాల వంతెన నిర్మించడంతో రోడ్డు ఎత్తు పెరిగి వైర్లు కిందికి అయ్యి రోడ్డు వెంబడి ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గాలి అధికంగా వీసినప్పుడు వైర్లు తెగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గతంలో కూడా ఆర్డిఓ దృష్టికి తీసుకు వచ్చామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఆర్టీవో గారు వెంటనే ఎలక్ట్రికల్ ట్రాన్స్కో డిఈకి ఫార్వర్డ్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారని వారు తెలియజేశారు.

## 12 ఏళ్ల తర్వాత తెరుచుకున్న మూతపడిన ప్రభుత్వబడి

**ప్రజాపక్షం/నాంపల్లి :** పన్నెండేళ్లుగా విద్యార్థులు లేక మూతపడిన రాందాస్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సోమవారం మళ్లీ విద్యార్థుల కేరింతలతో కళకళలాడింది. గ్రామ యువకులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తుల సమిష్టి కృషితో పాఠశాల పునఃప్రారంభం కావడం స్థానికంగా ఆనందోత్సాహాలను నింపింది.మండలంలోని రాందాస్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గత 12 ఏళ్లుగా విద్యార్థుల కొరత కారణంగా మూతపడి ఉంది. గ్రామ అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా గ్రామ యువత, ఉద్యోగులు, సర్పంచ్, ఉపసర్పంచ్,గ్రామ పెద్దలు కలిసి పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు ముందుకొచ్చారు. దాదాపు రూ. లక్ష వ్యయంతో పాఠశాల భవనానికి రంగులు వేయించడం, సిమెంట్ పనులు చేయించడం, బ్లాక్‌బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు అందించడం వంటి ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.






## బ్రిడ్జి నిర్మాణం కోసం కలెక్టర్‌కు విన్నపం

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలో నిర్మించబడుతున్న బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు కుడికాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు, గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం విన్నవించుకున్నారు. నేరడ, గాదిరెడ్డిపల్లె గ్రామాల మధ్య కాలువ నిర్మాణం చేయడం వల్ల రెండు గ్రామాల మధ్య దూర భారం పెరగడం వల్ల ఈ ప్రాంత రైతులు, రెండు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, అనేక సంవత్సరాలుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నామని, అనేక మార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు దరఖాస్తులు చేసుకున్న ఫలితం లేకుండా పోయిందని వారు వాపోయారు. సమస్య తీవ్రతను పరిగణలోకి తీసుకుని వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. అంతకు కలెక్టరేట్ ఆవరణలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాసోజు శంకరాచారి, మర్ల రాంరెడ్డి, గంజి కృష్ణయ్య, సన్యాసిరావు, మంద వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌బాబు, మురళీకృష్ణ, గంజి గోవర్ధన్, మర్ల రాజ్యలక్ష్మి , ఆవుల సైదమ్మ, మంద యశోద, ఆవుల యాదమ్మ, ఆవుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## గురప్పస్వామి చౌడమ్మ తల్లి పోతురాజు స్వామి జాతర



**ప్రజాపక్షం/చివ్వెంల :** శ్రీశ్రీశ్రీ గురప్పస్వామి చౌడమ్మ తల్లి పోతురాజు స్వామి జాతర సోమవారం మండలంలోని గుంపుల తిరుమలగిరి గ్రామంలో కన్నుల పండుగగా జరిగింది. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గురప్ప స్వామి చౌడమ్మ తల్లి పోతరాజు స్వామి వారులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల అశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొదమగుండ్ల నగేష్, ఉపసర్పంచ్ పిట్ట వెంకటరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ చెన్నోజు నరసింహచారి, నాయకులు దుబ్బాక ప్రభాకర్ రెడ్డి, కంచర్ల సుధాకర్ రెడ్డి, మంచికంటి గోపిరెడ్డి పాల్గొన్నారు.

## ఏపూరి సోమన్న చేతుల మీదుగా మబ్బు మహేష్ పాట విడుదల

**ప్రజాపక్షం/గుండాల;** మానవసేవే మాధవ సేవా అనే నినాధంతో ముందుకు వెళుతున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ సోమవారం ప్రజా కళాకరుడు ఏపూరి సోమన్నను మర్యాదపూర్వకంగా కలిసారు. జనగామ జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షుడు గట్టగళ్ళ సంజీవ రచలో పుల్కుర్తి రాజేందర్ పాడిన మబ్బు ఫౌండేషన్ పాటను ఏపూరి సోమన్న తెలంగాణ రాష్ట్ర ప్రంచాయతీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాధాని భూమన్న యాదవ్ చేతుల మీదుగా విడుదల చేశారు. మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మబ్బు మహేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ పాటలో పొందుపరచిన తీరుకు రచయిత గట్టగళ్ళ సంజీవను సోమన్న కొనియాడారు. ఈ సందర్భంగా సేవాకార్యాక్రమాలతో ముందుకు వెళుతున్న మబ్బు మహేష్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని దానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో బత్తిని భరత్, మలిపెద్ది విక్రమ్ రెడ్డి, రామ్ పికే, పరుశురాం, చందు, సంజీవ, రమేష్ పాల్గొన్నారు.





## గ్రామశాఖ నూతన అధ్యక్షుల ఎన్నిక

**ప్రజాపక్షం/గుండాల;** డిసిసి అధ్యక్షులు ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అంబాల, గంగాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇమ్మడి దరశథగుప్త అధ్యక్షతన నియమించడం జరిగింది. అంబాల గ్రామశాఖ అధ్యక్షులుగా పైళ్ల సత్తయ్య, ఉపాధ్యక్షులుగా లోడే మధు, జనరల్ సెక్రటరీగా ఎలక రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పంజాల శివ, గంగాపురం గ్రామశాఖ అధ్యక్షులుగా కాలి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహమ్మద్ అలీమ్‌లను నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆంజనేయులు, సర్పంచ్ మచ్చ నాగిరెడ్డి, సైదులు, బాషిరెడ్డి, నాగరాజు, బాషా, రమేష్, నరేష్‌రెడ్డి, కరుణాకర్, చైతన్య, నరేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మేజర్ పంచాయతీ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో వయోవృద్ధుల ఆశ్రమంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన కోరారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంఘం ఉపాధ్యక్షులు పీసర్ లింగారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పలంచి శ్రీకాంత్, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సోమ నరసింహ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై దట్టమైన కంపచెట్లతో ఇబ్బందులు

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలోని రావులపెంట గ్రామంలో చెరువు కట్ట చుట్టూ దట్టంగా పెరిగిన కంపచెట్లు వ్యవసాయదారులకు ఇబ్బందిగా మారాయి.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు హడావుడిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. చెరువు కట్ట కింద సుమారు 200 ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులు వ్యవసాయ పనుల కోసం చెరువు కట్టపై నుంచే రాకపోకలు సాగించాల్సి ఉంది. గత రెండు సంవత్సరాలుగా ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన కంపచెట్లు వాహనదారులకు,బాటసారులకు,పశువుల కాపరులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. రానున్నది వర్షాకాలం కావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



## బాధితుడికి న్యాయం కోసం గ్రామస్థుల ధర్నా



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన యువకుడు విద్యుత్ పనులలో గాయపడి ఆసుపత్రి పాలుకాగా సదరు యువకుడికి న్యాయం చేయాలని గ్రామస్థులు సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. కరెంటు పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్న జాల మనోజ్ ను విద్యుత్ లైన్ మెన్ గత నెల 30వ తేదీన కరెంట్ పనుల కోసం సహాయకుడిగా తీసుకెళ్ళాడు. గ్రామంలోని 11 కె.వి. లైన్ స్థంబంపైన మనోజ్ మరమ్మత్తులు చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ ఘాతానికి గురై స్థంబంపై నుండి పడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. చేతులు, కాళ్ళు, నడుము భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గత 17 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యుత్ శాఖకు సంబంధించిన ఏ ఒక్కరూ కూడా కనీసం పరామర్శించలేదని ఆందోళన కారులు విమర్శించారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని, నష్టపరిహారం ఇప్పించి తన కుమారుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మనోజ్ తల్లి భద్రమ్మ డిమాండ్ చేశారు.



## నేరడ,గాదిరెడ్డిపల్లె అనుసంధాన బ్రిడ్జి పూర్తికి కలెక్టరేట్ ఎదుట నిరసన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** శాబ్దాలుగా ఎదురు చూస్తున్న నేరడ,గాదిరెడ్డిపల్లె అనుసంధాన బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని త్వరగాతిన పూర్తి చేయాలని ఆగ్రామ రైతులు,ప్రజలు కలెక్టర్ ను కోరారు.నేరడ,గాదిరెడ్డిపల్లె అనుసంధాన బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేసి ప్రజల రాకపోకలకు విముక్తి కల్పించాలని కోరుతూ కాసోజు శంకరాచారి నేతృత్వంలో నేరడ,గాదిరెడ్డిపల్లె గ్రామాల రైతులు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాసోజు శంకరాచారి మాట్లాడుతూ నేరడగాదిరెడ్డిపల్లె గ్రామాల ప్రజలకు కనీస అనుసంధాన బ్రిడ్జి సౌకర్యం లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు మారినా అధికారుల పర్యటనలు జరిగినా ప్రజల కష్టాలు మాత్రం మారలేదన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేరడ,గాదిరెడ్డిపల్లె మధ్య అనుసంధాన బ్రిడ్జి నిర్మాణం కేవలం ఒక అభివృద్ధి పనికాదని, వేలాది మంది ప్రజల జీవనాడిని కలిపే ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వ్యవసాయం, విద్య, వైద్యం, రవాణా రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని వివరించారు. రైతుల గోడును శ్రద్ధగా విన్న జిల్లా కలెక్టర్ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,, రైతులు మర్ల రాజ్యలక్ష్మి, ఆవుల సైదమ్మ,మంద యశోద,ఆవుల యాదమ్మ,ఆవుల కవిత, వల్లపు పద్మ, వల్లపు సుజాత, చిరుగోని సాలమ్మ,తీగల కృష్ణారావు,తీగల వెంకటరావు,రామగిరి వసంత రావు,మర్ల ఉమారెడ్డి, ఆవుల నరసింహ,ఆవుల శ్రీను,వల్లపు శ్రీశైలం,చిరుగోని మల్లేష్,కడారి శంకర్,వల్లపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మేరు బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మిర్యాలగూడ యువకుడి ఘన విజయం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సికింద్రాబాద్ మల్కాజ్‌గిరి పరిధిలోని ఆర్ఆర్‌సీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'మేరు బ్యాడ్మింటన్ 2026 సీజన్ 3' క్రీడా పోటీలలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన టంగుటూరి సాయితేజ అద్భుతమైన ప్రదర్శనతో సత్తా చాటాడు. హోరాహోరీగా సాగిన ఈ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సాయితేజ తన అసాధారణ ప్రతిభతో డబుల్స్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించగా, సింగిల్స్ విభాగంలో ద్వితీయ బహుమతిని గెలుచుకుని అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి ఏపూరు భాస్కర్ రావు, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ కీర్తి వేణుగోపాల్, డీఎఫ్ఓ కొండా మోహన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు, రన్నరప్‌లకు తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల చంద్రమోహన్ ముఖ్య అతిథులతో కలిసి ఘనంగా బహుమతులు అందజేశారు. ఈ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో మేరు సంఘం ప్రముఖ నాయకులు పెండ్యాల గిరిధర్ మేరు, గుద్దేటి ¯కుమార్ మేరు, కొత్తపల్లి రమేష్ కుమార్ మేరు, కొవ్వూరు చంద్రకాంత్ మేరు, కర్నే ధరణి మేరు, రాపర్తి సాయినాథ్ మేరు, కొవ్వూరు ముఖేష్ మేరు, రుమాండ్ల జ్యోతిక మేరు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్‌కు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రాలు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రాలు అని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని అంగన్‌వాడీ టీచర్ పోకల వెంకటమ్మ కోరారు. వేసవి సెలవుల అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను ఉత్సాహ పూరితంగా పిల్లల తల్లిదండ్రులు మధ్య పండుగ వాతావరణంలో ఘనంగా మండలంలోని గానుగబండ అంగన్‌వాడీ కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమరరాపు సత్యావతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండల పరిధిలోని జానలదిన్నె, వైకుంఠాపురం, పత్తేపురం గ్రామ పంచాయతీల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. మూడు గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు ఆరువేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు నిత్యావసర పనులు, విద్య, వైద్య సేవల కోసం రాకపోకలను సాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సర్వీసులు లేక ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తుందని, వెంటనే అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించి ప్రజల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ప్రాణం తీసిన గెట్టు పంచాయితీ

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని రోటిగడ్డ తండాలో భూమి గెట్టు పంచాయితీ విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తి ఒక వ్యక్తిని రాళ్లతో కొట్టి చంపిన సంఘటన ఆదివారం సాయంత్రం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రోటిగడ్డ తండాకు చెందిన నేనావత్ రవీందర్‌నాయక్ (40)తోపాటు చౌల తాండాకు చెందిన ఇస్తావత్ రవి, ఇస్లావత్ రాజేందర్ నాయక్ అన్నతమ్ములకు తక్కళ్లపల్లి గ్రామ సమీపంలో సాగు భూమి ఉంది. ఈ నేపథ్యంలో ఎవరి భూమి వారు సాగు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం వారికి ఉన్న భూమిలో గెట్టు పంచాయితీ విషయమై ఇరువురి మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో మాట మాట పెరిగి కర్రలతో కొట్టుకోవడంతో పాటు, ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. ఈ విషయం గ్రామస్తులకు తెలియగా వెంటనే సంఘటన స్థలానికి పలువురు గ్రామస్తులు చేరుకున్నారు. అప్పటికే నేనావత్ రవీందర్‌నాయక్‌కు తల, శరీరంపై బలమైన గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ రవీందర్‌నాయక్‌ను కులంబసభ్యులు చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నేనావత్ చైతన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం

### పాఠశాల సమీపంలో రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రజలకు ముప్పుగా మారింది. ఇది కాలనీ ప్రధాన రహదారి కావడంతో రవాణా సంస్థ బస్సులతో పాటు వందలాది వాహనాలు, పాదచారులు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కనీస భద్రతా ఏర్పాట్లు లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ఈ ట్రాన్స్‌ఫార్మర్ ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో పాటు చాలా తక్కువ ఎత్తులో ఉండటం రక్షణ గోడ,ఇనుప ఫన్సింగ్,హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో చిన్నారులు,విద్యార్థులు,ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సమీపంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ ఈ ప్రాంతం గుండా ప్రయాణించాల్సి ఉంటుంది.వర్షాకాలంలో విద్యుత్ లీకేజీలు, షార్ట్‌సర్క్యూట్లు లేదా ఇతర సాంకేతిక లోపాలు తలెత్తే పరిస్థితి ఉండటంతో తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామాలలో ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో కామినేని హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు నర్సింహా, గంట రవి, ముధావత్ తనేష్, కామినేని హాస్పటల్స్ పిఆర్ఓ కళ్యాణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునః ప్రారంభం చెయ్యాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మూత పడినటువంటి ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునఃప్రారంభం చెయ్యాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి వినతి పత్రం సోమవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లేని కారణంగా మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని అన్నారు.ప్రతి ఒక్క గ్రామంలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా అక్కడ ఉన్నా నాయకులు దృష్టి సారించే విధంగా కమిటీ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోపి, ధనుష్, బ్రహ్మం ,మహేష్ ,గౌతం తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత తోరణాలతో చందంపల్లి బడి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** 2026/27 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సందడి నెలకొంది. పాఠశాలను మామిడి తోరణాలు, బెలూన్లు, కొబ్బరాకు స్వాగత ద్వారాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మేళతాళాల నడుమ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆహ్వానం పలికారు.ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య, భూపతి అనిత, వెల్మకంటి శ్రీహరి, ఎస్. అమరలింగాచారి,సీహెచ్ వరలక్ష్మి,ఎన్. రమణశ్రీతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/నాంపల్లి:** ఆరేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల తల్లిదండ్రులను కోరారు. మండలంలోని పక్కీర్ పురం గ్రామంలో సోమవారం మన ఊరు మన అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ డి.స్వర్ణ,ఆయా సుశీల, గర్భిణులు,బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

## రెడ్డి కాలనీలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ ఎన్నికల్లో చేసిన వాగ్దానంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో 20, 21వ వార్డులలో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి ప్రత్యేక కృషి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ దృష్టికి కోతుల సమస్యను తీసుకువెళ్లి మున్సిపల్ ఎన్నికల తర్వాత కోతుల బెడద లేకుండా చేయిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇవ్వగా సోమవారం మంకీ క్యాచర్స్ బృందాన్ని పిలిపించి స్థానిక 20, 21వ వార్డులలో దాదాపుగా 100 కోతులను పట్టించడం జరిగిందని అన్నారు. ఈ సమస్య ఎన్నో సంవత్సరాలుగా ఉందని మునిసిపల్ ఎన్నికలకు ముందు కూడా కోతులను పట్టించడం జరిగిందని వారు తెలిపారు. కోతుల బారిన పడి స్థానిక 20, 21వ వార్డులలో ఎంతో మంది ప్రమాదాల గురి అయ్యారని, ప్రతిరోజు రెడ్డి కాలనీకి దాదాపుగా 30 వేల మంది ప్రజలు వ్యాపార నిమిత్తం హాస్పిటల్స్ కు స్కూల్స్ కు వివిధ పనుల మీద వచ్చిపోతూ ఉంటారని ఈ కోతుల వలన ఎంతో ఇబ్బందులు పడుతూ ఉండేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజు, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో టెట్ పరీక్షలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో టెట్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ,ఆర్‌టిసి రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో టెట్ పరీక్షలు జూన్ 16 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందని,అభ్యర్థులు ఉదయం 8.30 గంటల లోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని,అభ్యర్థులు మధ్యాహ్నం 1.30 గంటల లోపు హాజరు కావాలని తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.జిల్లాలో ఎస్‌పీఆర్ స్కూల్‌లో మాత్రమే పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు,మొత్తం 1,304 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో సెల్‌ఫోన్లు,స్మార్ట్‌వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ స్వర్ణలత,పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ నీలం రెడ్డి, రాంబాబు,సీఎల్ఓ పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలపై అధికారులు సత్వరం స్పందించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి ప్రజావాణికి వచ్చే అర్జీలపై అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మిర్యాలగూడ ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి ఆదేశించారు. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ సమావేశ మందిరంలో సోమవారం అంతర్గత శాఖల అధికారులతో కలిసి ప్రజల సమస్యలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నిరుపేద గ్రామీణులు తమ చిన్నపాటి సమస్యల కోసం కూడా జిల్లా కలెక్టరేట్ చుట్టూ తిరిగి ఆర్థికంగా, శారీరకంగా నష్టపోవద్దనే ఈ ప్రాంతీయ ప్రజావాణిని అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ అవకాశాన్ని డివిజన్ పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో భూగర్భ జలాలు, విద్యుత్, స్థానిక సంస్థల సమస్యలపై సుమారు 6 ఫిర్యాదులు రాగా, సంబంధిత అధికారులను పిలిపించి తక్షణ చర్యల నిమిత్తం బాధ్యతలు అప్పగించారు. ఈ సదస్సులో విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసాచారి, మునిసిపాలిటీ మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ పిఓ వేణు, మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడిఒ ఎం. శేషగిరిశర్మ, ఎంఎఓ ఎం.ఋష్యేంద్రమణి, ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి నసీమా మెహ్రిన్ పాల్గొన్నారు. అలాగే వివిధ నిర్మాణ శాఖల డిఇఇలు శ్రీనివాస్, ఎండి.అహ్మదుల్లా, జనార్దన్, వి.సతీష్, శంకర్, విద్యుత్ ఎఇ నవీన్, ఐసీడిఎస్ దామరచర్ల పిఒ శాంతి, మిర్యాలగూడ సూపర్వైజర్ కె.నాగమణి, ఎక్సైజ్ ఎస్ఐ షేక్ పర్వీన్, ఎంపిఒ ఎం.రమేష్, హెచ్ డబ్ల్యూఒ జానిమియా, ఉపాధి హామీ పథకం నాగేశ్వరరావు, విద్యాశాఖ నుండి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నప్రసాద వితరణ

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్న ఆర్యోక్తిని చాటుతూ నార్కట్‌పల్లి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అమావాస్యను పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది.ప్రతి నెల పౌర్ణమి, అమావాస్య రోజుల్లో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సోమవారం అమావాస్య సందర్భంగా శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామివారికి దేవస్థాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంతాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి మహా నైవేద్యం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. కామినేని హాస్పిటల్ జనరల్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ రవిపాటి శ్రీధర్,ధర్మపత్ని జ్యోతి దంపతులు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సేవ ట్రస్ట్ ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి,ఏర్పుల సైదమ్మ,గుంటోజు రమేష్ ధర్మపత్ని సౌజన్య, ఉండ్రా లింగారెడ్డి ధర్మపత్ని భాగ్యమ్మ,కర్నాటి శ్రీనివాసులు ధర్మపత్ని రమాదేవి,గడ్డం ప్రవీణ్ ధర్మపత్నిలావణ్య,కొప్పు భాగ్యమ్మ పాల్గొన్నారు.

## ఈదురుగాలుల ఎఫెక్ట్.. పలుచోట్ల నష్టం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈదురుగాలులతో కూడిన వర్షం నకిరేకల్,కట్టంగూరు మండలాల్లో తీవ్ర ప్రభావం చూపింది. సోమవారం సాయంత్రం నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో పలు చోట్ల ఇండ్ల కప్పులు ఎగిరిపోగా,విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి.కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.కట్టంగూరు మండలం బొల్లెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో చెట్లు విరిగి పడినాయి విద్యార్థులు అక్కడ లేకపోవడంతో ప్రమాదంతప్పింది.సమాచారం అందుకున్న చందుపట్ల సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి,ఉపసర్పంచ్ ఓర్సు మంజుల శ్రీను,నాయకులు నర్సింగ్,రామ్‌నారాయణ గౌడ్,పుట్ట నాగయ్య,సిల్వర్ ప్రభాకర్ దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు.బాధితులకు ధైర్యం చెప్పి, చెట్లను తొలగించి రాకపోకలు పునరుద్ధరించే చర్యలు చేపట్టారు.

## సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,చంద్రం ఫౌండేషన్ చైర్మన్,తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ డాక్టర్ తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గడియారం సెంటర్‌లో వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దండంపల్లి సత్తయ్య,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి,రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు సతీష్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.



## అద్దంకి రోడ్డులో కారు బీభత్సం

### రెండు పల్టీలు కొట్టి చెట్లలోకి దూసుకెళ్లి కారు బోల్తా



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండల పరిధిలో గల ఎల్లారెడ్డిగూడెం శివారు అద్దంకి రహదారిపై శనివారం జరిగిన భీకర రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా మార్టూరు మండలానికి చెందిన కుటుంబం ప్రాణాపాయం నుంచి బయటపడింది. మార్టూరుకు చెందిన బండ్ల హరీష్(31) తన తల్లి చిన్నమ్మాయి (64),కుమారుడు యత్విక్ (7),కుమార్తె శిశిర (3)తో కలిసి ఏపీ 39 ఎఫ్‌డబ్ల్యూ 8889 నంబర్ గల రెనాల్ట్ క్విడ్ కారులో ప్రయాణిస్తుండగా, ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి కారు అదుపుతప్పింది. అదుపుతప్పిన వాహనం రెండుసార్లు పల్టీలు కొట్టి రోడ్డు పక్కన ఉన్న చెట్లలోకి దూసుకెళ్లి బోల్తా పడింది.ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయింది.అయినప్పటికీ అదృష్టవశాత్తూ చిన్నమ్మాయి, యత్విక్, శిశిరకు స్వల్ప గాయాలయ్యాయి. హరీష్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న వెంటనే సీఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. కారు రెండుసార్లు పల్టీలు కొట్టినా ఎయిర్‌బ్యాగులు తెరుచుకోవడంతో ప్రాణ నష్టం తప్పిందని స్థానికులు తెలిపారు. సీఐ సత్వర స్పందనతో బాధితులకు వెంటనే వైద్యం అందడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చిన్నమ్మాయి, ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.